# సృష్టికిరణం

రచన:- దాములూరి శ్యామల

టయిమ్ చూచుకొన్న కేశవ్ విసుగ్గా మొహం చిట్లించాడు. అప్పటికి 7—30 అయినా యింకా రావలసిన ట్రైనుగాలేదు. ట్రైయినుకోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. వాళ్ళుమాట్లాడుకొనే మాటల్లో ప్లాట్‌ఫాంఅంతా సందడిగాఉంది. యింకా ట్రైను వచ్చేసూచన కూడాలేదు. గంట క్రితమే స్టేషనుకొచ్చాడు కేశవ్ క్షణాలు లెక్కిస్తూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న కేశవ్ మనస్సంతా విసుగుతోనూ కోపంతోనూ నిండిపోయింది. రుమాలుతో నుదుటిని తుడుచుకుంటూ బుక్ స్టాల్‌వైపు నడిచాడు ఇంగ్లీషు మేగజైను ఒకటికొనుక్కున్నాడు వచ్చినదగ్గర్నించీ నిలబడీ పచార్లు చేస్తున్న అతనికి ఆక్షణంలో కాస్సేపు ఎక్కడైనా కూర్చోవాలనిపించింది. ఎక్కడా బెంచీలు ఖాళీలున్నట్టులేవు మెల్లగాఅడుగులువేస్తూముందుకు నడిచాడు. ఒక మూలగా బెంచీఖాళీగా ఉంది. ఎవరో ముసలాయన ఒక్కడే కూర్చున్నాడు కేశవ్ గబగబావెళ్ళి కూర్చున్నాడు. మేగజైను తెరిచాడు. అందులో ఏఒక్కటీచదవ బుద్ధికాలేదు. మూసేశాడు. అతని ఆలోచనలన్నీ ట్రైనులో రాబో తున్న అనూరాధను గురించే. ఆమె అందమైన రూపం అతని మనోనేత్రాల ముందు మాటిమాటికీ ప్రత్యక్షమవుతోంది. మనస్సంతా మధురమైన ఆలోచనలతో ఊగిపోతోంది. కేశవ్ పెదవుల మీద చిరునవ్వు మెరిసింది. ఒక చోట కుదురుగా కూర్చోబుద్ధి కావటంలేదు. అసలు అనూ బయు ద్దేరిందా? బయుద్దేరకపోతే యీ టెలిగ్రాం ఎందుకిస్తుంది ఏడిపించాలనా?...లేదు... అలా ఎప్పుడు చెయ్యదు, చేసే అవసరంకూడా లేదు. తన ఫ్రెండ్ మారేజీకి గాకుండా ఉంటుందా. అనూకి తనమీద ఎంతో ప్రేమ గౌరవం కూడాను. అనూ మనస్సు తనకు తెలుసు మామయ్య నిజంగా ఎంతో మంచివారు. లేకపోతే అనూ తనకు దక్కేదేనా? యింకో నెల తర్వాత అనూతనది కాబోతుంది? తనకంటే అదృష్టవంతు డెవరనిపిస్తుంది ఒక్కొక్కసారి.

సరిగ్గా నెలక్రిందట కాబోలు మామయ్య వెంటనే రమ్మనమని లెటర్ వ్రాశాడు. తనువెంటనే వెళ్ళాడు. గుమ్మంలో అడుగు పెట్టినతననుచూసి పెద్దగానవ్వారు ఆనవ్వు ఎందుకో ఏమిటో అర్థం కాలేదు మొదట. అత్తయ్యాని కేకేస్తూ! ఏమేవ్ యిలారా! అల్లుడు ఎలావాలాడో చూచావా? ఇది నీమీదా నామీదా గౌరవం అనుకున్నావా? కాదోయ్ ముఖ్యంగా మనరాధమ్మ! ఏం అల్లుడూ అంతేనా? అన్నారు. తనునవ్వాడు ఒకవిధంగా అదినిజంకూడా ఆరాత్రి భోజనాలు అయ్యాక తనను పిల్చి అన్నారు. "కేశవ్ నువ్వేలాగూ కాదనవు యం. ఏ పూర్తయిపోతుంది ఈ సంవత్సరమే రాధకు పెళ్ళిచేయాలని అనుకుంటున్నాం మరినీ అభిప్రాయం ఏమిటి?"

తను మనస్ఫూర్తిగా అంగీకరించాడు మళ్ళీ ఆయనే అన్నాడు. రాధనిజంగా మాకన్న పిల్లకాదు. యిరవై సంవత్సరాల క్రిందట తిరుపతిలో దొరికింది. అప్పట్నించీ ఏంతో అపురూపంగా పెంచుకుంటున్నాం. దానిమనస్సుకు ఎటువంటి బాధా కలిగించకుండా చూసుకోటమే నాధ్యేయం. రాధకు నువ్వంటే ప్రేమ అభిమానం. అందుకే నీకిస్తున్నాను." ఆమాటలు అంటున్నప్పుడు తను నిజంగా ఉప్పొంగిపోయాడు. తనువెంటనే మళ్ళీవచ్చేశాడు. వారం రోజుల క్రిందటే ఎగ్జామ్స్ అయిపోయాయి వైనెలలో ముహూర్తం కూడా నిర్ణయించారు. అనూ తనది కాబోతోంది. తన భార్యగా జీవితంలో భాగస్వామి అనూ!...అబ్బ!.. ఈ ట్రైన్ యింకారాదేం? ఇంత లేట్ ఏమిటి?...అమాయకత్వంతో మెరిసిపోయే ఆకళ్ళు తనను చూడగానే బరువుగా వాలి పోతాయి కాబోలు? చిరునవ్వుతో వెలిగిపోయే ఆమొహం సిగ్గుతో ఎర్రగా"

[13 వ పుటలో]

[6వ పుటనుండి]

"ఏ ఊరు బాబూ వెళ్ళేది.?

మధురాతి మధురంగా ఊహించుకొని మురిసిపోతున్న కేశవ్ ఉలిక్కిపడి ప్రక్కకుతిరిగాడు యింతాకట్నించీ అతను ప్రక్కన కూర్చున్న దెవరో గమనించలేదు. ఎవరో ముసలాయన వార్ధక్యం తెచ్చిపెట్టిన సహజమైన మార్పు ఆ మొహంలో స్పష్టంగా కనిపిస్తోంది. లోతుకుపోయిన కళ్ళు క్రిందుగా నల్లటిచారలు ఆ మాపుల్లో ఏదో అశాంతి నిరాశ కృశించిపోయిన శరీరం చూసేవారికి జాలిగొలిపేలా ఉన్నాడు. కేశవ్ గౌరవంగా సమాధానం చెప్పాడు. "ఊరుగాదండీ గెస్టును రిశీవ్ చేసు చేసుకోవాలి.

అలాగా అన్నట్లు చూశాడాయన. "ఎంతవరకూ చదువుకున్నావుబాబూ." మళ్ళీ ఆయనే అడిగాడు.

"యం. ఎ. ఎగ్జామ్స్ వ్రాశాను" కేశవు అన్నాడు,

"మీనాన్నగారు ఏం చేస్తుంటారు?"

"బిజినెస్."

కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా దొర్లాయి కేశవ్ మళ్ళీ వాచ్ చూసుకొన్నాడు. ఎంతో విసుగ్గా అతని కనుబొమ్మలు ముడివేసుకొన్నాయి. అతని మనస్సునిండా అనూరాధ గురించి ఆలోచనలే. తనెంత ఆదుర్దాపడుతున్నాడో మరి అనూ కూడా అంతే ఆదుర్దాగా ఉంటుందా?...అలా అనుకోగానే కేశవ్‌కి నవ్వొచ్చింది

"నీకు పెళ్ళిఅయిందాబాబూ"

కేశవ్ ఆలోచనలు మళ్ళీ ఆగిపోయాయి. ముసలాయన వైపు చూసి అన్నాడు 'వచ్చేనెలలో ముహూర్తం సెటిల్ చేశారు.'

కేశవ్ మాటల్లో కొంచెంసిగ్గు తొంగిచూసింది.

'పిల్ల బాగుంటుందా? నీకు నచ్చిన పిల్లేనా'?

'ఊ' అప్రయత్నంగానే అన్నాడు కేశవ్ ముసలాయన కేశవ్‌ని పరీక్షగాచూచాడు. లావుగా పొడుగ్గా వయస్సుకు దగ్గ రూపంతో ఠీవిగా కూర్చున్న కేశవ్ ఆయనకెంతో ముచ్చటగా ఉన్నాడు, రాధమ్మ ఉంటే ఈపాటికి పెళ్ళీడుకొచ్చేది ఇలాంటి అబ్బాయికి రాధమ్మ ఎంతబాగా జోడుగా ఉండేదో?...కానీ దేముడు అన్యాయంచేశాడు. తనరాధమ్మ దూరంగా ఎక్కడుందో? ఏలా ఉందో? ముసలాయన మనస్సులో అశాంతి ఆవరించింది. ఎవరితోనూ చెప్పుకోలేని బాధ!...దిగులు!...

కేశవ్ ఏదో ఆలోచిస్తున్నాడు రుమాలును గాలిలో తమాషాగా త్రిప్పుతున్నాడు.

'పిల్ల దేవూరుబాబూ.'

కేశవ్ ప్రక్కకి మొహంత్రిప్పాడు. 'వైజాగ్' అన్నాడు

'తల్లిదండ్రి ఉన్నారా' ముసలాయన ఎంతో ఆశక్తిగా అడుగుతున్నాడు.

'ఏంప్రశ్నలివి?'—కేశవ్ మనస్సులో అనుకున్నా జవాబివ్వకుండా ఉండలేక పోయాడు. ఉన్నారు. అన్నాడు.

ముసలాయన మాట్లాడలేదు, ఆయన మొహం అదోకరకంగా మారిపోయింది. గతం జ్ఞాపకం వచ్చింది. రాధమ్మ నిజంగా అన్యాయంచేసింది. లేకపోతే తన్నిలా. ఒంటరిగాచేసి వెళ్ళిపోతుందా?


**దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము**

నపుంసకత్వము, శుక్ల నష్టము (హస్త ప్రయోగము, అంగము సన్నగిలి కురచ సంభోగ కాలమందు అసంతృప్తి స్థితి) ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగని వీర్యస్తంభనకల్గి హాయినిచ్చును. స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడతగినది ఉబ్బసము, బోదకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు గ్యారంటీ వైద్యము పోస్టుద్వారా కూడ చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి. కుమారస్వామి దేవర
ట్రావెలర్సు బంగ్లా రోడ్డు
తెనాలి (ఎపి)


చిట్టితల్లి, ఒక్కసారి కనిపించకూడదూ? రాధమ్మ బంగారు తల్లి...ముసలాయన హృదయంలో మెనుతుపాను! ... ఎందుకో కళ్ళల్లో నీళ్ళుతిరిగాయి. పైపంచెతో తుడుచుకున్నాడు. గబగబా పెట్టె తెరచి అందులో ఒక కవరు తీశాడు. ఆకవరులో చిన్న పోటో బయటకు తీసి రెండు మూడు క్షణాలు ఆదేపనిగా చూసి వెంటనే పెట్టెలో పెట్టేశాడు.

ఇదేమీ కేశవ్ గమనించలేదు. భరింపరాని...ఈ ఆలస్యం పిచ్చెక్కిందిలాఉంది. రైల్వే డిపార్టుమెంటు వారిమీద ఎంతో కోపం వచ్చిందతనికి మనస్సులోని విసుగునూ, కోపాన్నీ, ముఖకవళికల ద్వారా స్పష్టంచేస్తూ మౌనంగా కూర్చున్నాడు. అంతలోనే మైక్‌లో ఎనౌన్సుమెంటు చేసారు

అనివార్య కారణాలవల్ల, రైలుయింకా ఒక్క అరగంట ఆలస్యంగా వస్తుందని.అదివిన్న కేశవ్‌కి వెంటనే లేచి ఇంటికివెళ్ళిపోవాలనిపించింది. దానికితోడు మెల్లి మెల్లిగా ప్రారంభ మవుతున్నతల నొప్పి.

"యింకాఎంత ఆలస్యం బాబూ" ముసలాయన అడిగాడు.

,,అరగంటట: అరగంట" విసుగ్గా ధ్వనించింది కేశవ్‌కంఠం:

"నీపేరేమిటిబాబూ"

"కేశవ్"

"మరి?,.. అదే...నువ్వు పెళ్ళి చేసుకోబోతున్నావే?...అపిల్ల"

విసుగ్గాఉన్న కేశవ్;ఈ ప్రశ్నలు వింటుంటే యింకాఎంతో విసుగనిపించింది. మొదట వెంటనే జవాబివ్వలేదు. మళ్ళీ సభ్యతా సంస్కారాలు అడ్డొచ్చాయి. ముసలాయన వంకసూటిగా చూస్తూ అన్నాడు "అనూరాధా" అంటూ

ఏదోసంతోషవార్త విన్నట్లుగా మారిందిముసలాయనమొహం ... కళ్ళల్లోవెలుగు లాంటిది ప్రవేశించింది. తనలోతానే గొణుక్కోటం ఎదో ఆలోచిస్తూనట్లు ఉండడం,వెంటనే ఎదోజ్ఞాపకం వచ్చినవాడిలా విరక్తిగానవ్వకోటం... ఆనివేత, ల్లో మొఖందాచుకోటం...

ఇవన్ని పూర్తిగా గమనించిన కేశవ్‌కి ఎంతో చిత్రమనిపించింది. ముసలాయన తలెత్తి కేశవ్‌వంక చూశాడు. ఆకళ్ళల్లోఅదేఅశాంతి. ...దిగులు...

అయన్ను చూస్తుంటే కేశవ్‌కి అంతకమునుపు లేని జాలి ఎగ్గొడింది. ఆయనెందుకో బాధపడ్తున్నట్లుగా కన్పించిందతనికి.

"మీరేఊరు వెళ్ళాలి"-అడిగాడు కేశవ్. ముసలాయన విరక్తిగానవ్వి అన్నాడు "ఊరా?...లేదు ... బాబూ...

...ఎఊరూవెళ్ళను...

...ఎవరినన్నా రిసీవ్ చేసుకోవాలా? కేశవ్ మళ్ళీ అడిగాడు. లేదన్నట్లుతలలూపాడాయన...

"మీకు పిల్లలున్నారా?"

ముసలాయన మాట్లాడలేదు, ఆలోచిస్తున్నట్లుఉండిపోయాడు. కాస్సేపు ఆగాక, ఉన్నట్లుండి "ఒక్క ఆడపిల్ల"... అన్నాడు హీనమైన స్వరంతో...

ఆయన చెప్తున్న తీరు చూస్తూంటే కేశవ్‌కి, అస్పష్టంగాఉంది. ఆయనగురించి యింకా తెలుసుకోవాలనిపించింది.

... పెళ్ళిచేశారా?" ఎక్కడ ఉంటారు?"

కేశవ్ వేసిన ప్రశ్నకుముసలాయన ఉలిక్కిపడి నట్లయ్యాడు. ఆయనహృదయం గిలగిల్లాడి పోతోంది. పెళ్లిఖికి వస్తున్నదుఃఖం అసంగతి కేశవ్‌కు ఎం తెలుసు?...

...ఉంకే చేసేవాడ్ని...పెద్దచదువు...చెప్పించెవాణ్ని. ...కా నీ ...దేనుడు...అ..న్యా..యం... చేశాడు బా...బూ .నాబాధ .ఎవరికి చెప్పను వణుకుతూ చెప్పాడాయన. కేశవ్ మనస్సు చివుక్కుమంది. లేనిపోనివి అడిగి ఎందుకు బాధపెట్టానా అనిపించింది.

కెశవ్ వాచి చూశాడు ట్రైన్ రావటానికి యింకా పదిహేను నిమిషాలు మాత్రమే మిగిలింది.

"బాబూ ఒక్కవిషయంచెప్ప" కేశవ్ ముసలాయనవైపు తిరిగాడు మళ్ళీ.

"నాతల్లిని నేనెంత ప్రేమగా చూశానను కున్నావు. లేక లేక పుట్టింది గారాబంగా చూసుకొనేవాడ్ని వ్చ అది అన్యాయం చెసింది బాబూ నాకు కాకుండా పోయింది..ఇది అన్యాయం కాదా బాబూ నా తల్లిమళ్ళీ నాకు కనిపిస్తుందా? ఎందుకు కనిపిస్తుంది? వ్చ

ఆయాసంగా బాధగా, వణుకుతున్న కంఠస్వరముతో చెప్పి అరచేతుల్లో మొహందాచు కున్నాడు ముసలాయన.

కేశవ్‌కి ఆయనకు ధైర్యం చెప్పాలని "బాధపడకండి పని పోయినవాళ్ళు తిరిగి వస్తారా మనం అన్నీ మరిచి పోవాలి" అని చెప్పాలని అనిపించింది, అతనిక్కూడాకళ్ళల్లోగిర్రున నీళ్ళుతిరిగాయి.

దూరంగా రైలుకూత: వస్తున్నట్లు సిగ్నల్:

కెశవ్ ఒక్క ఉదుటున లేచి గబ గబా అడుగులు వేశాడు.

ఫస్ట్‌క్లాస్ కంపార్ట్ మెంట్లన్నీ అతిజాగ్రత్తగా పరికిస్తున్న అతనికళ్ళు. అప్పుడే దిగుతున్న అనూరాధని చూడగానే సంతోషంతో మెరిశాయి,

అనూరాధ కెశవ్‌నిచూడగానే కళ్ళతోనే నవ్వింది ఆమెచేతిలోని సూట్‌కేస్‌ను అందుకొని కుడి చేతితో అనూరాధ చేతిని అందుకొని పెదవులు కొరికుకున్నాడు కెశవ్,

"ఏమిటి! ఏమి టది"?-అనూరాధ వారిస్తున్నట్లుగా అంది ప్రేమగా నవ్వాడు కెశవ్

అంతమందిజనాన్ని తప్పించుకుంటూ అడుగులు వేయసాగారిద్దరూ మనస్సులో ఏంతో మధురాతి మధురంగా ఊహించుకుంటూ,

కనిపించే ప్రతి ఆడ పిల్లనూ పరీక్షగా ఆశక్తిగా ఆశగా చూస్తున్న

[10 వ పుటలో]

[14-వ పుట నుండి]

రెండు కళ్ళు, వస్తున్న అనూరాధ మీద నిలిచాయి. ఆకళ్ళ తాలూకు వ్యక్తిని ఆమె నెక్కడో చూసినట్లుగా, పరిచయం ఉన్నట్లుగా అనిపించింది. అందమైన ఆపల్చటి మొహమూ కుడికంటి క్రిందుగా చిన్నపుట్టుమచ్చ.. తీర్చి దిద్దిన ముక్కు.. ఎక్కడో చూసినట్లు.. నాలుగేళ్ళ వయస్సులో తిరుపతిలో తప్పిపోయిన రాధమ్మ. జ్ఞాపకం వస్తోంది ఒకవేళ రాధమ్మేనేమో! ఔను.. రాధమ్మ పోలికలు చాలా కనిపిస్తున్నాయి రాధమ్మ యిలారా ఒక్కసారి రామ్మా; అవ్యక్తికి గొంతెత్తి పెద్దగా అరవాలని పించింది. కానీ గొంతు పెగల్లేదు. ఆయన గుండె వేగంగాకొట్టుకుంటూ ఠకీమని ఆగిపోయింది..

ఒకస్మృతికిరణం ఆగిపోయింది అదేసమయంలో యింకొస్మృతికిరణం ఎక్కడో ఉదయించె ఉంటుంది:

"యింతాక ఒక వ్యక్తిని తల్చుకుంటుంటె చాలా బాధగాఉంది అనూ" కేశవ్ కాఫీ సిప్ చేస్తూ అంటున్నాడు,

"ఏం?"- ప్రశ్నించింది అనూరాధ.

"ఆయన కొక కూతురుండేదట ఎంతో ప్రేమగా ప్రాణసమానంగా చూసుకుంటుండే వారట పాపం! చాలా బాధపడ్తూ చెప్పారు. కానీ గాడ్ అన్యాయం చేశాడు

"ఏమైంది?- అనూరాధ ఎంతో ఆత్రుతగా అడిగింది.

" చనిపోయింది" భారంగాచెప్పాడు కేశవ్.

పెట్టెలోని వస్తువులను పరిశీలిస్తున్న త్రైల్వే పనివాళ్ళకు అముసలాయన అడ్రెస్ తెలియదు. రెండు మూడు చిరిగిపోయిన పాతపంచెలు వాటి అడుగున ఒక చిరిగి నలిగి ఉన్న కవరు అందులో ఒకచిన్నఫొటో! నాలుగేళ్ళ పాతది! దానిక్రిందుగా వ్రాసి ఉన్న పేరు "అనూరాధ" .. ★

---

# ప్రకటన

మహారాజశ్రీ పాతపట్నం డి॥ మునసబు కోర్టులో

O. S. 29 of 1969
E. P. 61 of 69

గవర క్రిష్ణమూర్తి వాది

యర్లంకి వెంకునాయుడు J. D.

పై నంబరు అమలు బాకీవగయిరాలు రాబట్టునిమిత్తం అమలులో జప్తికాబడినట్టు ప్రతివాదికి హక్కుఅనుభవములుగల పాతపట్నం తాలూకా హిరమండలం సబు రి॥వారి యిలాకా పాకళి గ్రామంలో సర్వే 134/1 పూరా య, 1—60 ట్లు తూర్పుదిశ 1/3 వంతు0—53 1/3 ట్లు విస్తీర్ణంగలవెట్టుమామిడితోట యున్నూ అందున 8 మామిడి చెట్లతో వారిపేర ప్రతివాది వ్రాయించిన తే 12—4—66 టిగల రూ 500 అయిదువందల రూపాయిలుస్వాదీనం తనకా బాకీకిలోబడి పై కోర్టువారి యెదుట 11-8-70 తేదీన పగలు 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు వేలం వేయబడును. వలయువారు ఆనాడు హాజరయి పాడుకొనవచ్చును. మిగతావివరములు వాదిఅడ్వకేట్ ఆపీసులో నున్నూ నాజరువారి ఆపీసులోదొరకును.

(Sd) J. N. Patnaik,
Advocate.
పాతపట్నం.

---

# ప్రకటన

రాజశ్రీ గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 143 of 62
E. P. 668 of 69

Between :—

తాడికొండ రామయ్య వాది D.H.R.

And

తాడికొండ సుబ్బారావు వగయిరాలు ప్రతివాదులు. J.D.Rs.

యీనంబరు డిక్రీబాకి వసూలు చేయుటకుగాను 2 ప్రతివాది తాలూకు దిగువ చూపించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 6—7—1970 తేది పగలు 11 గంటలకు వేలంజరుగును. గనుక పాడదలచినవారు పాడుకొనవచ్చును,

షెడ్యూలు

గుంటూరు డి॥ దుగ్గిరాల సబు డి॥ లో చేరిన పెనుమూలి గ్రామంలోని 2వ ప్రతివాది తాలూకు వేలంకావలస్న స్థిరాస్తి

డి॥ నె॥ 3/1 యి, 2-14 సెం జుమలె భూమి హద్దులు . తూ॥ పెద్దిబొట్ల వీరయ్య భూమి ద॥ తోలుచూరి రంగమణి భూమి ప॥ కంచర్ల మల్లయ్యభూమి ఉ॥ సర్కారు డొంక యీమధ్యన వున్న య. 1—7 ట్ల భూమి, సదరు భూమికి తూర్పునుండి పెద్దిబొట్ల వీరయ్యగారిభూమికి దక్షిణపువైపు గట్టువెంబడి ఏర్పడియున్న మామూలు పంటకాల్వద్వారా నీరు పెట్టుకొనే నీటిహక్కు.

Rs. 4000 by Amin.
2000 by D. H. R.

జి. నారాయణరావుగారు,
డి. హెచ్. అడ్వకేటు,